# మంచిర్యాల కుమ్రం భీం ఆసిఫాబాద్

5 | శనివారం 27 జనవరి 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD




బెల్లంపల్లి ఉత్తమ రిటర్నింగ్ అధికారిగా అవార్డు అందుకుంటున్న అదనపు కలెక్టర్ రాహుల్

## ఉత్తమ సేవలకు ప్రశంసలు



సుదీర్ రాంనాథ్ కేకన్, డీసీపీ



ఉత్తమ చెన్నూర్ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు



ఉత్తమ మంచిర్యాల రిటర్నింగ్ అధికారి రాములు

మంచిర్యాల అర్బన్, జనవరి 26 : జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పలు రంగాల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ రాహుల్, డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ అవార్డులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 202 మందికి అవార్డులు పంపిణీ చేశారు.



ఎల్ కిష్టయ్య, డీటీవో | జీ హన్మంత రెడ్డి, డీసీవో కార్యాలయ అసిస్టెంట్ రిజిస్ట్రార్ | ఎంఎస్ వినీత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ | సత్యనారాయణ, మత్స్యశాఖ అధికారి | వెంకట రమణ, ఎంప్లాయ్‌మెంట్ అధికారి



పిన్న రాజేశ్వర్, ఏవో | డీ మధుసూదన్, బీ సెక్షన్ సూపరింటెండెంట్ | అజ్మీరా లక్ష్మీకాంత్, జూనియర్ అసిస్టెంట్ | శివ, కెమెరామెన్ | ఏ సంధ్యారాణి, తహసీల్దార్, దండేపల్లి



ఈ మల్లిఖార్జున్ | రాజ్ మహ్మద్ | వో తిరుపతి | సంకె శ్రీనివాస్ | బానోత్ కిషన్ నాయక్



రాజు కొలుగూరి | కందుల మాధవి | కొల్లూరి సంపత్ కుమార్ | పీ నర్సింహా స్వామి | డాక్టర్ శ్రావ్య



ఎల్ సునీల్‌కుమార్ | శ్రీపతి బాపు | బీ బావ్ సింగ్ | కే చౌదరి | ఏ రమేశ్



విజయ్‌కుమార్ | జీ వివేకానంద రెడ్డి | సూరం మల్లేశ్ | డాక్టర్ కే సతీశ్ | ఎన్ ఆనంద్



పోకల వెంకటేశ్వర్లు | బోగె సురేందర్ | సుప్రజ | జే సుజాత | రవికుమార్



ఆసిఫాబాద్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ హేమంత్ సహదేవరావు, ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఎస్పీ సురేశ్‌కుమార్



ఆసిఫాబాద్ : కలెక్టర్ హేమంత్ సహదేవరావుకు గౌరవ వందనం చేస్తున్న పోలీసులు



మంచిర్యాల జడ్పీ బాలుర పాఠశాల మైదానంలో జెండా ఎగరేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

# త్రివర్ణ రెపరెపలు

## మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాలు ఆవిష్కరించిన కలెక్టర్లు బదావత్ సంతోష్, బోర్కడే హేమంత్
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు ప్రదానం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న స్టాళ్లు, శకటాల ప్రదర్శనలు

మంచిర్యాల ప్రతినిధి/మంచిర్యాల ఏసీసీ /ఆసిఫాబాద్, జనవరి 26 : మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాల మైదానంలో కలెక్టర్ బదావత్ సంతోష్, ఆసిఫాబాద్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. జిల్లాల ప్రగతికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగానికి, పోలీస్ శాఖకు, సమాచార శాఖకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు, అవార్డులు అందించి అభినందించారు. ఆయాచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్యాలు చేశారు. మంచిర్యాలలో స్టాళ్లు, శకటాల ప్రదర్శనలు ఆకట్టుకోగా, అధికారులు పరిశీలించారు. మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్, మోతీలాల్, డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎఫ్‌వో శివ్ ఆశీష్‌సింగ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎస్పీ సురేశ్‌కుమార్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, అదనపు ఎస్పీ అచ్చేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : నృత్యం చేస్తున్న చిన్నారులు



స్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ రాహుల్



పోలీసులకు వందనం చేస్తున్న మంచిర్యాల కలెక్టర్ సంతోష్, డీసీపీ, డీఎఫ్‌వో



నృత్యం చేస్తున్న విద్యార్థులు



వేడుకలకు హాజరైన అధికారులు

# రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతారా..?

### కాంగ్రెస్ సర్కారుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

- హామీల అమలులో కాలయాపన
- బీఆర్ఎస్ శ్రేణులపై దాడుల చేస్తే సహించం
- రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు
- బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, హాజరైన చెన్నూర్, మంచిర్యాల నియోజకవర్గాల కార్యకర్తలు

సీసీసీ నస్పూర్, జనవరి 26 : 'రైతుబంధు అడిగితే రైతులను చెప్పులతో కొడతారా.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమంటే.. ముఖ్యమంత్రి ఒకటి చెబితే.. మంత్రులు మరొకటి చెబుతూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు.' అంటూ బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ మండిపడ్డారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నస్పూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావుతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ భవన్‌లో చెన్నూర్, మంచిర్యాల నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా గడవక ముందే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఎన్నికల ముందు ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చారని, 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలు గెలిచి వాగ్దానాలు నెలవేర్చలేకపోతున్నారని, చెన్నూర్‌లో 45 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని, అగ్రికల్చర్ యూనివర్సిటీ, మండలానికో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మిస్తామని చెప్పి ఇప్పుడు ఊసెత్తడం లేదన్నారు. చెన్నూర్ ఎత్తిపోతల పథకం, అయిల్‌పాం ఫ్యాక్టరీలకు కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభోత్సవాలు చేస్తే వాటిని రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు రూ. 2500 భృతి, వృద్ధులకు పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ ఏమైందని ప్రశ్నించారు. రైతుబంధు కోసం ఎన్నికలకు ముందు కేటాయించిన నిధులు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ సర్కారులో ఎన్నికలకు ముందు 7 మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.25 కోట్ల చొప్పున మంజూరు చేస్తే రద్దు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపుతో కేసులు, దాడులు చేస్తే సహించేదిలేదన్నారు. స్థానిక సంస్థల్లో అవిశ్వాస తీర్మానాలతో నీతిలేని రాజకీయాలు చేస్తున్నారని, ప్రజల కోసం ఎంతటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. అవసరమైతే లాఠీ దెబ్బలు తింటామని, జైలుకు కూడా వెళ్లడానికి వెనకాడబోమని స్పష్టం చేశారు. కార్యకర్తలు ఏం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, ప్రజలు తమకు ఇచ్చిన ప్రతిపక్ష బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉందన్నారు. అబద్ధపు ప్రచారాలతో గెలిచిన కాంగ్రెస్‌కు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని చెప్పుకొచ్చారు. ఈ నెల 30న బెల్లంపల్లి, ఫిబ్రవరి 4న చెన్నూర్, 5న మంచిర్యాల నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, తిప్పని లింగయ్య, అక్కూరి సుబ్బయ్య, మేరుగు పవన్‌కుమార్, ఈసంపల్లి ప్రభాకర్, పెట్టం లక్ష్మణ్, బేర సత్యనారాయణ, మేడిపల్లి సంపత్, వంగ తిరుపతి, కుర్మిళ్ల అన్నపూర్ణ, గర్శె రామస్వామి, గోగుల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తితో ఆడాలి

- జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు
- కోనేరు యువసేన ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కౌటాల, జనవరి 26: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో ఆడాలని జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరుకృష్ణారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో కోనేరు యువసేన ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. కాసేపు వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఆయన వెంట కౌటాల, చింతలమానెపల్లి ఎంపీపీలు బసార్కర్ విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, సర్పంచ్ వొజ్జల మౌనిష్, ఉపసర్పంచ్ పసునూరి తిరుపతి, కోఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీ, సీనియర్ ఉపాధ్యాయుడు లూర్దు రాజు, నాయకులు డబ్బా బాపు, రవీందర్ గౌడ్, మధుకర్, అశోక్, సోల్ల బాపు, ప్రకాశ్, కత్తెర్ల ఆత్మారాం, రమేశ్, రాంచందర్, బ్రహ్మయ్య, గోపాల్, సాయి, నిర్వాహకులున్నారు.

## ఉద్యోగావకాశాలు కల్పించాలి



మాట్లాడుతున్న దుబ్బగూడెం గ్రామస్తులు

కాసిపేట, జనవరి 26 : సింగరేణి ఓపెన్ కాస్ట్ నిర్వాసిత గ్రామమైన దుబ్బగూడెం గ్రామస్తులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని పలువురు డిమాండ్ చేశారు. శుక్రవారం దుబ్బగూడెం శివారులోని బోర్ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సింగరేణి అధికారులు ఓపెన్ కాస్ట్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి మూడేళ్లు అవుతందని, అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇకనైనా న్యాయం చేయాలని, లేదంటే ఓసీ ప్రాజెక్టును అడ్డుకుంటామని హెచ్చరించారు.

## పురపాలక సంఘాల ఆధునీకరణకు చర్యలు

- కలెక్టర్ బదావత్ సంతోష్
- మంచిర్యాలలో జంక్షన్‌లు ప్రారంభం



జంక్షన్లను ప్రారంభిస్తున్న కలెక్టర్

మంచిర్యాల ఏసీసీ, జనవరి 26 : జిల్లాలోని పురపాలక సంఘాల ఆధునీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన జంక్షన్‌లను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బీ. రాహుల్, డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, డీఎఫ్‌వో శివ్‌ఆశీష్ సింగ్, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పురపాలక సంఘం అభివృద్ధి, ఆధునీకరణ, సుందరీకరణలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీటాకీస్ చౌరస్తాలో ప్రకృతి నేపథ్యం, బెల్లంపల్లి చౌరస్తాలో దేశభక్తి నేపథ్యంతో జాతీయ జెండా, త్రివిధ దళాల సైనికుల ప్రతిమలు, వెంకటేశ్వర టాకీస్ చౌరస్తాలో కుటీర పరిశ్రమలు ప్రతిబింబించేలా జంక్షన్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, పోలీసు అధికారులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

## బైక్ ర్యాలీ

మంచిర్యాల అర్బన్ : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, ఉపాధ్యక్షుడు జీ ప్రకాశ్, జిల్లా సహాయకార్యదర్శి దూలం శీను, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రవి, నాయకులు శ్రీనివాస్, గోపినాథ్, దొండ ప్రభాకర్, లాల్‌కుమార్, చంద్రశేఖర్, బాలాజీ, రాజేశ్వరి, చరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ట్రస్మా మాజీ ప్రధాన కార్యదర్శి మృతి..

## నేడు ప్రైవేట్ పాఠశాలల బంద్



రాజారెడ్డి(ఫైల్)

శ్రీరాంపూర్, జనవరి 26 : తెలంగాణ ప్రైవేట్ పాఠశాలల సంఘం (ట్రస్మా) మాజీ ప్రధాన కార్యదర్శి, మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్ రాజారెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు జిల్లా అధ్యక్షుడు బత్తిని దేవన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్, రాష్ట్ర కార్యదర్శి మల్లెత్తుల రాజేంద్రపాని తెలిపారు. రాజారెడ్డి మృతికి సంతాపకంగా ఈ నెల 27న మంచిర్యాల జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. రాజారెడ్డి 30 ఏళ్లపాటు విద్యారంగంలో సేవలందించారని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు అనేక హక్కులు సాధించి పెట్టారని పేర్కొన్నారు. రాజారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.